

# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY NEWS PAPER



ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం

గురువారం, అక్టోబర్ 17, 2024 పేజీలు : 4 వెల : 3


మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల

## సంక్షేమం చాలా ముఖ్యం

ఆయా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి జిల్లా ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ చేపడుతున్న ఐసిడిఎస్ ఆక్టివిటీస్, చైల్డ్ ప్రొటెక్షన్, అడాప్షన్, చైల్డ్ హెల్ప్ లైన్ పై అధికారులతో బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమీక్షించారు.

4



విద్యార్థుల భవిష్యత్తుకు..

## బంగారు బాటలు వేయాలి

—వివరాలు 4లో..

# 'ఇందిరమ్మ'కు అర్హులను ఎంపిక చేయాలి

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- గ్రామాలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలి
- ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు
- ప్రతి రైతుకు 2 లక్షల రుణ మాఫీ తప్పనిసరిగా పూర్తి చేస్తాం
- జనవరి నుంచి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా
- ఖమ్మం రూరల్ మండల సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించిన మంత్రి

—వివరాలు 2లో..



## బాధితులను ఆదుకోండి..

సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

4



## ఉపకార వేతనాలు విడుదల చేయాలి

పీడీఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

**ఖమ్మం టౌన్, అక్టోబర్ 16 (తెలంగాణ కెరటం):** రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గందరగోళ పరిస్థితిలో ఉందని, విద్యా రంగంపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించి పెండింగ్ స్కాలర్ షిప్ & ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని పీ డీ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నామాల ఆజాద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సహాయ కార్యదర్శి ఇటికల రామకృష్ణ, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యం

—మిగతా 3లో



తెలంగాణ కెరటం TELANGANA KERATAM తెలుగు దిన పత్రిక TELUGU DAILY NEWS PAPER

గురువారం, అక్టోబర్ 17, 2024

## రావినూతల చర్చి నిర్మాణానికి 'పొంగులేటి' రూ.20వేల విరాళం



**బోనకల్ మండలం, అక్టోబర్16 (తెలంగాణ కెరటం):** మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల విజ్ఞప్తి మేరకు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రావినూతల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చికి రూ. 20వేలను బుధవారం ఉదయం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో విరాళంగా అందించారు. భవిష్యత్తులోనూ చర్చి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విరాళం అందుకున్న చర్చి నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, చర్చి నిర్వాహకులు ఏసుపోగు ప్రభాకర్, తాళ్లూరి రత్నం, తాళ్లూరి ఏసు, తుడుం ప్రసాద్, తాళ్లూరి సామియేలు, కాంపాటి జాన్, తాళ్లూరి వెంకటి తదితరులు ఉన్నారు.

## పేద విద్యార్థుల అభివృద్ధే లక్ష్యం

**రజక విద్యా సేవా సంక్షేమ సంఘ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్**



**ఖమ్మం, అక్టోబర్16 (తెలంగాణ కెరటం):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో గత కొన్నేళ్లుగా ఉపాధ్యాయులు నిరుపేద కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే కేవలం విద్య తోనే సాధ్యమతుందని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు వేవలూటి శంకర్ తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో గత ఉన్నత విద్య అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశగా వారికి ప్రోత్సాహక బహుమతులు అందింస్తున్నామని కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ ఆధారంగా మంచి మార్కులు సాధిస్తున్న రజక విద్యార్థులకు కోసం విద్యా సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు శంకర్ తెలిపారు. రజకులు అనేక ప్రాంతాల్లో వెనుకబడి ఉన్నారని, తల్లిదండ్రులు లేని పిల్లలు, పేదరికం కారణంగా ఉన్నత విద్యార్థులు చదవలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి తమ సంస్థ చేయూతని అందిస్తుందని అన్నారు. పూర్తి సమాచారం కోసం 8096646072, 6304330529 నంబర్లను సంప్రదించాలన్నారు.

## 'ఇందిరమ్మ'కు

# అర్హులను ఎంపిక చేయాలి

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**గ్రామాలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలి**

**ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు**

**ప్రతి రైతుకు 2 లక్షల రుణ మాఫీ తప్పనిసరిగా పూర్తి చేస్తాం**

**జనవరి నుంచి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా**

**ఖమ్మం రూరల్ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం జిల్లా బ్యూరో, అక్టోబర్16 (తెలంగాణ కెరటం):** ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల అర్హులకు నిరుపేదలను మాత్రమే ఎంపిక చేయాలని, ఒక అనర్హుడిని ఎంపిక చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచిలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి బుధవారం ఖమ్మం రూరల్ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలలో ఉన్న సమస్యలను ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకొని రాగా, మంత్రి అధికారులతో వెంటనే పనులు పూర్తి అయ్యేలా సూచనలు ఇస్తూ, సంబంధిత పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు పూర్తవుతున్న నేపథ్యంలో నెలాఖరు నాటికి గ్రామాల వారీగా మంజూరు చేయాల్సిన ఇండ్ల జాబితా వస్తుందని, మొదటి దశలో నిరుపేదలను పార్టీలకతీతంగా ఎంపిక చేయాలని సూచించారు. జనవరి ఒకటి నుంచి రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తుంద ని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీ పెండింగ్ ఉన్న 13 వేల కోట్లు విడుదల చేయడం జరుగుతుందని, ఏ రైతుకు కూడా రుణమాఫీ ఎగ్గొట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీకి సంబంధించి షెడ్యూల్ విడుదల చేస్తామని, ఆ షెడ్యూల్ ప్రకారం 2 లక్షల పైగా రుణాలు ఉన్న వారు పై నున్న రుణాలు చెల్లిస్తే 2 లక్షల వరకు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తామని అన్నారు. బయటి ప్రాంతాల నుంచి సన్న వడ్లు మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి వారం మండలంలోని గ్రామాలను ఎంపిడిఓ, తహసిల్దార్ లు తప్పనిసరిగా పరిశీలించాలని, ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ఖమ్మం రూరల్ మండలంలో ప్రజలకు అవసరాల మేరకు అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు స్థలం గుర్తించాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న చోట నీరు సరఫరా చేయాలని, లేని పక్షంలో స్థానికంగా ఉన్న వనరులను సమకూర్చుకొని యుద్ధ ప్రాతిపదికన నీరు సరఫరా చేసే విధంగా పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని, తర్వాత డ్రెయిన్ల నిర్మాణం మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల పర్యటన సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వం నుంచి దశల వారీగా మంజూరు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. దూరదృష్టితో అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విధంగా స్మశాన వాటికలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు పూర్తయితే వాటికి బిల్లును సైతం త్వరగా అందేలా చూస్తానని మంత్రి తెలిపారు. ముత్తగూడెం విద్యార్థుల సౌకర్యార్థం ఆర్.టి.సి. బస్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్లెగూడెం నుండి ఎం.వి. పాలెం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పడిపోయిన విద్యుత్ పోల్ లను వెంటనే తొలగించాలని, వేలాడుతున్న విద్యుత్ వైర్ లను సరి చేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ సురేష్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దిన పత్రిక
TELUGU DAILY NEWS PAPER



## ఐద్వా మహాసభలను జయప్రదం చేయండి

**బుగ్గవీటి సరళ, ఎం భారతి, పిలుపు**



**ఖమ్మం టౌన్, అక్టోబర్, 16 (తెలంగాణ కెరటం):** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం ఖమ్మం సుందరయ్య భవన్లో బుధవారం సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు రమణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర నాయకులు బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల సందర్భంగా అక్టోబర్ 21న కొత్తగూడెం లో బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభకు వక్తలుగా ఐద్వా ఆల్ఇండియా కార్యదర్శి మరియం దావల్లే, ఆలిండియా నాయకరాలు బృందా కారత్, టి జ్యోతి, మల్లు లక్ష్మి హాజరవుతారనిమహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బండి పద్మ సంగం జిల్లా ఆఫీస్ బేరర్స్, ఎస్ కే మెహ్రూనీస బేగం, నాగ సులోచన, పయ్యావుల ప్రభావతి, జొన్నలగడ్డ సునీత, బెల్లం లక్ష్మి, సుమతి, కత్తులఅమరావతి, గుడిమెట్ల రజిత, 36 మంది జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆపద కాలంలో పార్టీని కాపాడాం

**పాల్వంచ, అక్టోబర్ 16 (తెలంగాణ కెరటం):** కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డామని ఆ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు దేవీలాల్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బట్టు మురళి నాయక్, పాల్వంచ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు మెంటం రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్వంచ అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశం దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆపద కాలంలో పార్టీ జెండాను భుజాన వేసుకొని ప్రజల్లోకి తీసుకెళ్లిన ప్రతీ కార్యకర్తను ఆదుకోవాలని కోరారు. కొంతమంది వలసవాదులు కార్యకర్తలను విస్మరించడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల యూత్ ప్రెసిడెంట్ గిరి నాయక్, గణేష్, రాము నాయక్, బాలు నాయక్, దేవరాజ్, బీమా, మాలునాయక్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కట్ట సోమయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షఫీ, వెంకీ, శ్రీను, సుధాకర్, నాగరాజు, మనోజ్, మంగీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధిలో ముస్లింల పట్ల వివక్ష: అపోహ



యండి.షఫీయుజమ,
ఫ్రీలాన్స్ జర్నలిస్టు,
ఖమ్మం జిల్లా.

భారతదేశంలో ఎన్డిఎ దశాబ్ద కాలపు పాలనలో విపరీతమైన దృష్టిని ఆకర్షించిన వర్గం ముస్లిం. అంతర్జాతీయ మీడియా సైతం వీరిపట్ల వివక్ష, హక్కుల విషయం ఎన్నో కథనాలు పేర్కొన్నారు. ముఖ్యంగా ముస్లింలలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్య ముఖ్యమైన అంశంగా పేర్కొన్నాయి. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో 2023 ఆర్థిక సంవత్సరంలో కేవలం 15 శాతం మంది ముస్లింలు మాత్రమే సక్రమంగా పనిచేస్తున్నారని ఒక నివేదిక తెలిపింది. భారతదేశంలోని ఒక సాధారణ ముస్లిం కుటుంబం నెలకు 200 దళార్లకన్న తక్కువ సంపాదిస్తున్నారని మరొక నివేదిక నొక్కిచెప్పింది, ఇటీవల అమెరికాలో ప్రచురించబడిన మరొక నివేదిక, ముస్లింల రాజకీయ, సామాజిక స్థితిగతులు, వారిపై రాజకీయ పక్షపాతం గురించి చర్చించింది. ముస్లింల ఈ ఆర్థిక స్థితిగతుల కు కారణం నిజానికి ఆరోపించ బడిన వివక్ష కాదు.. కానీ వారి విద్యా స్థాయి, నైపుణ్యం, ఆధునిక సాంకేతికతకు దగ్గరకాకోవడం, ఉపాధి విధానాల గురించి అవగాహన లోపం, ఆర్థిక పరిమితులు, ప్రభుత్వ కార్యక్రమాలు పై అవగాహన లోపం వంటివి కారణం.రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు/సంస్థలు ద్వారా ప్రచారం చేయ బడిన విభజన కథనాలు ఈ సమస్యలను మరింత క్లిష్టతరం చేస్తాయి. కానీ భారత రాజ్యాంగంలోని 'అందరికీ సమాన అవకాశం' అనే సూత్రం ఎవరికైనా, కుల మతాలకు అతీతంగా, జీతంతో కూడిన ఉద్యోగాలు పొందే అవకాశాలు పుష్కలంగా అందించింది. కావున విదేశీ సంస్థ చేసిన ఆరోపణలు వాస్తవ రహితాలు, రాజకీయ ప్రేరేపితాలుగా కనిపిస్తున్నాయి. ఈ అంతర్జాతీయ నివేదికలు పక్షపాతంతో ఉన్నాయని, ఉద్దేశపూర్వకంగా భారత దేశ ప్రతిష్టను కించపరిచే ఉద్దేశ్యంతో ఉన్నాయని, సున్నితమైన సామాజిక సమతుల్యతను భంగపరుస్తున్నాయనీ నిర్ద్వంద్వంగా కొట్టి పారేశాయి. నిజానికి ఆల్ ఇండియా సివిల్ సర్వీసు పరీక్షలలో ఎంతో మంది ముస్లిం అభ్యర్థులు ఉద్యోగాలు సాధించి సమాజానికి, ప్రజలకి సేవచేస్తున్నారు. ఇది ఎన్నో పరిశోధనలు రుజువు చేశాయి. ఉపాధి అనేది నైపుణ్యం, విద్య, నియామకంలో సౌలభ్యం మొదలైన అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది కానీ మతంపై కాదు. అందువల్ల, వివక్ష భారతదేశంలో విస్తృతమైన దృగ్విషయం అని చెప్పలేము. ఎందరో ముస్లింలు ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ సంస్థలలో, మీడియా, విద్యా రంగంలో ఉద్యోగాలు చేస్తున్నారు. కావున నిరుద్యోగం అన్ని వర్గాలను సమానంగా ప్రభావితం చేసే ఒక సాధారణ దృగ్విషయమే కానీ మతపరమైన గుర్తింపుకు ఆపాదించలేము. రాజకీయ ఫలితాలు మెజారిటీ ప్రజల అభిప్రా యం ద్వారా నిర్ణయించబడతాయి, కానీ ఉపాధి అనేది దరఖాస్తుదారుల సమూహా పు అర్హతలు లక్షణాల ద్వారా పూర్తిగా నిర్ణయించబడుతుంది. అందువల్ల, ఉపాధిలో ముస్లింల పట్ల ఆరోపించిన వివక్ష చర్చకు ఒక నిర్దిష్ట ముగింపుకు చేరుకోవడానికి హేతుబద్ధంగా నిష్పాక్షికంగా చర్చించి చూడాలి.

## ఉపకార వేతనాలు విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, ఆర్జెసి కృష్ణ లు లు డిమాండ్ చేశారు. స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటేష్ అధ్యక్షతన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ 18న పెద్ద ఎత్తున ఛలో కలెక్టరేట్, దశల వారిగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం నాయకులు కోట అప్పిరెడ్డి, మోహన్ రెడ్డి, కిరణ్ శౌరి, నవీన్, బొమ్మ సత్య ప్రసాద్, డేర్ కిరణ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్ లు ప్రసంగించారు.

## మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల

# సంక్షేమం చాలా ముఖ్యం

### అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, అక్టోబర్16 (తెలంగాణ కెరటం):** బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ చేపడుతున్న ఐసిడిఎస్ ఆక్టివిటీస్, చైల్డ్ ప్రొటెక్షన్, అడాప్షన్, చైల్డ్ హెల్ప్ లైన్ పై అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. లోప పోషణకు గురైన పిల్లలను సాధారణ స్థితికి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తాగునీటి వసతి, విద్యుత్, మరుగుదొడ్లు మొదలైన కనీస వసతులు కల్పించాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో మునగ, కరివేపాకు, ఉసిరి, చింత, వెలగ మొక్కలు తప్పనిసరిగా నాటాలని ఆదేశించారు. ఈ మొక్కలు నాటి వినియోగించడం ద్వారా విటమిన్ ఏ, సి, డి మరియు క్యాల్షియం పుష్కలంగా వస్తాయని దీని ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. జిల్లాలో అద్దె భవనాల్లో కొన సాగుతున్న అ ంగ న్వాడీ కేంద్రాల వివరాలు, స్థలం వివరాలు అందజే యాలని సిపిడిఓ లను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలు, ఐసిడిఎస్ కార్యాలయంల నిర్మణానికి త్వరలోనే స్థలం కేటాయిస్తామన్నారు. జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన, బాలల భిక్షాటన మరియు బాల్య వివాహాల నిర్మూలన కోసం డి సి పి యు సమన్వయంగా పనిచేసి జిల్లాను బాలల స్నేహపూరిత జిల్లాగా మార్చాలని అన్నారు. జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో తమ పరిధిలో ఎంతమంది పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు ఉన్నారో వారి ఖచ్చితమైన వివరాలను నిర్దేశించిన పట్టిక ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. ఖచ్చితమైన వివరాలు నమోదు చేయడం ద్వారా వారి ఆరోగ్య స్థితికి అనుగుణంగా వైద్యశాఖ అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉందని కలెక్టర్ అన్నారు. సమీక్ష సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనిన, ప్రాజెక్ట్ సీపీడీవోలు, సిడబ్ల్యుసి మెంబర్లు, డి సి పి యు యూనిట్ మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తుకు..

# బంగారు బాటలు వేయాలి

**ఖమ్మం స్పోర్ట్స్, అక్టోబర్16 (తెలంగాణ కెరటం):** ఉమెన్ క్రికెట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి, క్రికెట్ సీనియర్ కోచ్ మతీన్ ఆద్వర్యం లో సర్ధార్ పటేల్ స్టేడియంలో శాట్ చైర్మెన్ శివ సేనా రెడ్డికి జాతీయ స్థాయి మహిళా క్రికెట్ క్రీడాకా రిణీలు రాధిక, శైలజ, సుభద్ర, పద్మ, అంజలి శాలు వాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా క్రీడాకారులు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు విద్య ఎంత అవసరమో వారి బంగారు బాటలకు క్రీడా విభాగం కూడా అంతే అవసరమని అన్నారు. క్రీడా అభ్యున్నతి దిశగా శాట్ చైర్మన్ శివ సేనా రెడ్డి చొరవ చూపాలని విన్నవించారు. అదే విధంగా ఖమ్మం జిల్లాలో గలఒక డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులు ఖమ్మం జిల్లా కేంద్రంలో బాల బాలికలకు క్రీడా శిక్షణలో భాగంగా క్రికెట్ మైదా నం కోసం 5 ఎకరాల స్థలాన్ని కేటాయించి, విద్యా ర్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని వారు శాట్ చైర్మెన్ ద్వారా విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, డీవైఎస్ఓ సునీల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



# బాధితులను ఆదుకోవాలి..

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్16 (తెలంగాణ కెరటం):** మంత్రులకు శంకుస్థాపనల మీద ఉన్న దృష్టి వరదల్లో నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇప్పించాలని దృష్టి లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వ రరావు అన్నారు. వరద బాధితులకు నష్టప రిహారం అందించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిపిఐ జిల్లా నాయకులు నూనె శశిధర్ అన్నారు. మున్నేరు వరద బాధితులను ఆదుకో వడంలో ముగ్గురు మంత్రుల నిర్లక్ష్య వైఖరి వీడాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఆర్ జె సి కృష్ణ అన్నారు. గత నెల ఒకటో తేదీన కురిసిన భారీ వర్షాల కారణంగా ఖమ్మం మున్నేరు ఉప్పొంగింది వరద ముంపుకు వేలాది ఇల్లు నీటమునిగాయి ఇండ్లలోని అనేక వస్తువులు ఇల్లు దెబ్బతిన్నాయి. సర్వం కోల్పోయిన ప్రజలకు కట్టుబట్టలే మిగిలాయి. ఆ ప్రజలను ఆదుకోవడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలం చెందాయి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 16,500 ఇంకా వందల మందికి బ్యాంక్ అకౌంట్ లో పడటం లేదు తీవ్రంగా దెబ్బతిన్న ఇళ్లకు పూర్తిగా నష్టపోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వేస్తున్నాయి. వరదముంపు బాధితులను ఆదుకోవాలని



సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగే శ్వరరావు సిపిఐ జిల్లా నాయకులు నూనె శశిధర్ రావు టి బి ఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్ జె సి కృష్ణ అన్నారు. బుధవారం ఖమ్మం అర్బన్, రూరల్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. మున్నేరు బాధితుల లిస్టు తయారు చేయకుండా వారికి ఆర్థిక సహకారం అందించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ బాధితులకు రూ.3 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని ఉన్న ముగ్గురు మంత్రులు వివిధ శంకుస్థాపన కార్యక్ర మాలతో. సమీక్ష సమావేశాలతో రోజులు గడుపుతున్నప్పటికీ వరద బాధితులని పట్టించుకోవడంలో నిర్లక్ష్య వైఖరి అవలం బిస్తున్నారని, వెంటనే వరద బాధితుల పరి స్థితులపై వారి బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు పడే విషయంపై సమీక్షలు కూడా నిర్వహించాలని, అధికారులను అప్రమత్తం చేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో నీట మునిగిన రైతుల పొలాలకు నష్టప రిహారం రైతులకు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వై విక్రం యర్రా శ్రీనివాసరావు, భూక్య శ్రీనివాసరావు, నంద్ర ప్రసాద్, దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య ,కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, బండారు యాకయ్య, ఎస్కే ఇమామ్, ఎస్ కే సైదులు, శీలం వీరబాబు, ఎస్ కే బాబు, ఎస్కే అమీనా, తమ్మినేని రంగారావు, రంగు హనుమంత చారి, సారంగి పాపారావు, టిఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్ మాటేటి నాగేశ్వ రరావు, రుద్ర గాని శ్రీదేవి, రామ్మోహన్ రావు, కొప్పెర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.